మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## రెవెన్యూ డివిజన్ స్థాయిలో "ప్రజావాణి" కార్యక్రమం

**సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి**

**ఫిర్యాదుల ప్రక్రియ మరింత సమర్థవంతంగా**

**నిర్వహించేందుకు కృషి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి (ఫైల్)

**వనపర్తి,మే 1, ప్రభాతవార్త :** ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత పారదర్శకమైన, బాధ్యతాయుతమైన వ్యవస్థను ఏర్పాటుచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజావాణి" కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అదనంగా, వెంటనే అమలులోకి వచ్చే విధంగా ప్రతి రెవెన్యూ డివిజన్‌స్థాయిలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినట్లు ఆయన వెల్లడించారు. ఈమేరకు జిల్లాలోని అన్నిరెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల4వతేదీ (సోమవారం) నుంచి ప్రారంభించి, నిరంతరంగా నిర్వహించేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన పిటిషన్ల సంఖ్యను అదేరోజు ముగింపునాటికి సేకరించి, ప్రభుత్వం సూచించిన నమూనాప్రకారం నివేదికగా పంపించాల్సిందిగా తెలిపారు. ఈఫార్మాట్ త్వరలో తెలియజేయబడుతుందని చెప్పారు. అలాగే, ఫిర్యాదుల నమోదు, పరిశీలన, పరిష్కార ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సీజీజీద్వారా వెబ్ ఆధారిత అప్లికేషన్ అభివృద్ధి చేయబడుతున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకొని తమ సమస్యలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు.



మేడే ఉత్సవాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## ఆర్టీసీ కార్మికులు కాబోయే ప్రభుత్వ ఉద్యోగులు

**వనపర్తి శాసనసభ్యులు తుడి మేగారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,మే1 ప్రభాతవార్త:**ఆర్టీసీ కార్మికులు కాబోయే ప్రభుత్వ ఉద్యోగులు అని ,వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం చూసుకుంటుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో గల ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన మేడే ఉత్సవాలలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆర్టీసీ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు కాబోయే ప్రభుత్వఉద్యోగులు అని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం చూసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండే ఆర్టీసీ వ్యవస్థను బలోపేతం చేయడంలో కార్మికుల పాత్ర ఎల్లప్పుడూ గుర్తుంచుకోదగ్గది అని, నిరంతరం ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజా రవాణా వ్యవస్థను నడపడంలో శిగిది కార్మికులు నిత్యం కష్టపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్, స్థానిక కౌన్సిలర్లు,డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, ఆర్టీసీ అధికారులు, కార్మికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శిశువు రక్షిత ఆశ్రమం ను ప్రారంభిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## శిశువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మెరుగైన చికిత్స.**

**క్రాడిల్ బేబీ విభాగం ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్**

**గద్వాల మే 01,ప్రభాతవార్త:** ఎవరూ లేని, వదిలివేయాలనుకున్న శిశువులను సంరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైల్డ్ సేఫ్టీ, ప్రొటెక్షన్, అడాప్షన్, ఆఫ్టర్ కేర్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో క్రాడిల్ బేబీ (ప్రతి శిశువుకు రక్షిత ఆశ్రయం) విభాగాన్ని జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఏర్పాటుచేసిన బాల భరోసా ప్రత్యేక వైద్య శిబిరంలో వివిధ సమస్యలతో చికిత్స పొందేందుకు వచ్చిన చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. వికలత్వం కలిగిన చిన్నారులకు అందిస్తున్న చికిత్స, ఇతర సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ చిన్నారులకు నిబంధనలను అనుసరించి సదరం సర్టిఫికెట్లను జారీ చేయడం జరుగుతుందని, తద్వారా వికలాంగ పెన్షన్ పొందేందుకు అవకాశం ఉందన్నారు. వ్యాయామం, ఇతర పద్ధతుల ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు నయం అయ్యేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. మహబూబ్నగర్ లోని డిఈఐసి ఆసుపత్రి నుంచి వారానికోసారి అక్కడి వైద్య సిబ్బంది గద్వాలకు వచ్చి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు చికిత్స అందించేందుకు కృషి చేయాలన్నారు. వైద్య సిబ్బంది సూచనల మేరకు తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఎక్సర్సైజులు చేయించాలని తద్వారా పిల్లలు సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ సునంద, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, డిసిపిఓ నరసింహా, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**మే 31 వరకు ర్యాలీలు, సభలకు అనుమతి తప్పనిసరి**



**నారాయణపేట,మే 1 ప్రభాతవార్త :** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా 30 పోలీస్‌యాక్ట్‌ను అమల్లోకి తీసుకొచ్చినట్లు జిల్లా ఎస్పీ డా.వినీత్ తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు ఈనిబంధనలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లాలో ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలు గుమికూడే కార్యక్రమాలు కూడా నిషేధంలో భాగమేనని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా జీవనానికి అంతరాయం కలిగించే విధంగా జరిగే సమావేశాలు పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే లేదా అపోహలు సృష్టించే పోస్టులు పెట్టిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. చట్టం ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా ముందుగా దరఖాస్తు చేసుకుని పోలీసుల అనుమతి తీసుకోవాలని ప్రజలను కోరారు.

# విద్య రంగం పటిష్టతకు కృషి



నియామక పత్రాలు అందజేస్తున్న మంత్రి

- యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు చిత్తశుద్ధితో ఉన్నాం
- శిల్పారామంలో మెగా జాబ్ మేళాను ప్రారంభించిన యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- డిగ్రీతో పాటు నైపుణ్యాలు కీలకం : విప్ యెన్నం
- యువతకు మెగా అవకాశం: ఎమ్మెల్యే జిఎంఆర్ , పాల్గొన్న కలెక్టర్ కుష్బూ గుప్తా
- సుమారు 6000 మంది యువతీ, యువకులు హాజరు



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 1 ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్యారంగంను బలోపేతం చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అహర్నిశలు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్రపశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజనశాఖా మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శిల్పారామంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం యువత సంక్షేమం వారి భవిష్యత్తు కోసం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గురుకులపాఠశాలలు, వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాల కోసం మెస్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు వివరించారు. గత పదేళ్లుగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పునఃప్రారంభించి సుమారు 25వేల మందికి ప్రయోజనం కల్పించామని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా విస్తృత అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో 1.30కోట్ల మంది యువత ఉద్యోగాల కోసం నమోదు చేసుకున్నారని, వారికి అవకాశాలు కల్పించేందుకు 2,200 ప్రైవేట్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. సెట్విన్, టాస్క్‌ద్వారా నైపుణ్య శిక్షణలు అందిస్తూ, యువతను ఉద్యోగయోగ్యులుగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లాలో మెగా జాబ్‌మేళాలో 105 కంపెనీలు పాల్గొంటున్నాయి, ప్రత్యక్ష ఇంటర్వ్యూల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అందిస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి 24,680 మంది అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా ఈ జాబ్ మేళాలలో నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ జాబ్ మేళాను ఉపయోగించుకొని యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉద్యోగాలు సాధించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఉద్యోగ కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని, ముఖ్యమంత్రి తో మాట్లాడి ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. విద్య , ఉద్యోగ, ఉపాధి రంగాలనే కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడే పుట్టి పెరిగిన బిడ్డగా పాలమూరులో వ్యవసాయ రంగ అభివృద్ధిపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించారని అన్నారు. జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించనున్నట్లు తెలిపారు.

**ఉద్యోగార్థుల భవిష్యత్తుకు నైపుణ్యాలే కీలకం: విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

డిగ్రీ సర్టిఫికెట్లు మాత్రమే కాకుండా ప్రొఫెషనల్ స్కిల్స్ కూడా అవసరమని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. టెక్నాలజీ పరిజ్ఞానం, ప్రాక్టికల్ అనుభవం ఉద్యోగ సాధనలో కీలకమని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టామని, కంప్యూటర్, కోడింగ్, ఫ్యాషన్ డిజైన్, బ్యూటీషియన్ కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఏటీసీ సెంటర్ల ద్వారా ఆధునిక శిక్షణ, సెట్విన్ పునరుద్ధరణ, టాస్క్ ద్వారా కంప్యూటర్ శిక్షణ వంటి చర్యలతో యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు.

**యువతకు మెగా అవకాశాలు: ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో భాగంగా పది థీమ్ లను నిర్ణయించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూత్ సర్వీసెస్ థీమ్ కింద ఈ జాబ్ మేళా నిర్వహించడం గొప్ప నిర్ణయమన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు కల్పించామన్నారు.

**జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా మాట్లాడుతూ...**

జిల్లాలో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళా పట్ల సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్, ఐటీశాఖ, టాస్క్ సహకారంతో హైదరాబాద్‌తో పాటు స్థానికంగా ప్రముఖ కంపెనీలు పాల్గొనడం విశేషమన్నారు. సుమారు 6,000 మంది యువత పాల్గొనడం ఆనందకరమని తెలిపారు. 8వ తరగతి నుండి పీజీ వరకు చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు లభించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎంపికైన వారికి రూ.20,000 నుండి రూ.14 లక్షల వరకు వేతనాలు లభించే అవకాశముందని తెలిపారు.

**మంత్రి ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ...**

ఈ సందర్భంగా ఇంటర్వ్యూల్లో ఎంపికైన అభ్యర్థులకు మంత్రి వాకిటి శ్రీహరి నియామక పత్రాలు అందజేశారు. దేవరకద్రకు చెందిన గాయత్రికి రూ.2.1 లక్షలప్యాకేజీతో, జడ్చర్లకు చెందిన చంద్రకాంత్‌కు రూ.2.5 లక్షల ప్యాకేజీతో, నారాయణపేటకు చెందిన విష్ణుమూర్తికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో యం.ఎల్ .సి, శాసన మండలి చీఫ్ విప్, పట్నం మహేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ చైర్మన్ శివ సేనా రెడ్డి, వీసీ ఎండీ ఏ. సోని బాల దేవి, టాస్క్ సి ఈ. ఓ నితిన్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .ఎల్ .బి హరిప్రియ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్ల కోత్వాల్, నగర డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, పరిశ్రమల శాఖ జి ఎం.యాదయ్య, జిల్లా క్రీడలు యువజన అధికారి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల చూపు బిజెపి వైపు

**బిఆర్ఎస్ కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయారు**

**రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్**

**హామీలు నెరవేర్చకుండా మోసం చేసిన కాంగ్రెస్**

**మే 10న తెలంగాణకు మోదీ**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ**





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే1 ప్రభాతవార్త :** గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలన రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని ఆ రెండు పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయిందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నాం అని జోస్యం చెప్పారు. బిజెపి రావాలని ఆకాంక్షి స్తున్నారని, కాంగ్రెస్, బిఆర్ఎస్‌పై నమ్మకం పోయింది అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీలను అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. వదిన హైదరాబాద్ కు మోడీ..తెలంగాణలో ఏ 783కోట్లతో అభివృద్ధిపనులకు ప్రధానినరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపీ డీకే అరుణ వెల్లడించారు. ఈనెల10న హైదరాబాద్‌కు ప్రధాని మోడీ చేరుకొని వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. సమ్మక్క సారక్క విశ్వవిద్యాలయం పనులు ప్రారంభమవుతున్నాయని, దేశంలో 12గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్ కారిడాలు మంజూరు చేస్తే అందులో ఒకటి తెలంగాణకి ఇచ్చిందన్నారు. గుడెబల్లూరు నుంచి మహబూబ్నగర్ వరకు ఫోర్‌లైన్ జాతీయరహదారికి 3175కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేసిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు మూడు దశాబ్దాల నుంచి పెండింగ్లో ఉందని వాజపేయి హయాంలో అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీ అని 2004లో మాట ఇచ్చి తప్పింది కూడా కాంగ్రెస్ అని విమర్శించారు. కాంగ్రెస్ టీఎంసీ డిఎంకెలు మహిళా ద్రోహులుగా మిగిలిపోయారన్నారు. దక్షిణాదికి కేంద్రం అన్యాయం చేస్తుందని తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. ఉత్తర దక్షిణాన విద్వేషాలు సృష్టించి దేశాన్ని విభజించే విధంగా రెచ్చగొట్టారని, మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యతిరేకించిన పార్టీలకు మహిళలు భవిష్యత్తులో గుణపాఠం తప్పక చెబుతారని చెప్పారు. నీళ్లు నిధులు నియామకాల నినాదం నెరవేరలేదని తెలంగాణలో బిజెపి ప్రభుత్వం తెచ్చుకొని ఆ నినాదాన్ని నెరవేర్చుకుందాం అనే విశ్వాసం ప్రజల్లో ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కవిత పార్టీ కూడా షర్మిల లాగే ఏదో ఒక పార్టీలో విలీనం చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.పద్మజ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు కట్ట సుధాకర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శులు కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి, నాగిలి గారి రమేష్ కుమార్, రాజేష్ కుమార్ , పద్మవేని , బుచ్చిరెడ్డి, కార్పొరేటర్ పిట్టల యాదయ్య, గుండా సంతోష్ కుమార్, మర్రి జ్యోతి, ధర్పల్లి హరికృష్ణ, కృష్ణవర్ధన్ రెడ్డి, ముచెర్ల జనార్ధన్ రెడ్డి, పడాకుల సత్యం, పెద్ద నరసింహులు, ఎంబి బాలకృష్ణ, కొంగళి శ్రీకాంత్, ఎడ్ల కృష్ణయ్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, లక్ష్మి దేవమ్మ, గోవిందు నాయక్, పరుఖ్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కుప్పలో పసిబిడ్డ..

**శిశువు పాదాలు పీకుతున్న కుక్కలు..**

**మహబూబ్‌గర్ జిల్లా జడ్చర్లలో అమానవీయ ఘటన**



**జడ్చర్ల, మే 1, ప్రభాతవార్త :** అప్పుడే పుట్టిన ఆడ శిశువును గుర్తుతెలియని వ్యక్తులు చెత్తకుప్పలో పడవేయడంతో ఆడ శిశువు పాదాలను కుక్కలు పీక్కుతిన్న హృదయ విదారక ఘటన మహబూబ్‌గర్ జిల్లా జడ్చర్లలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. జడ్చర్ల పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ గుట్ట సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన ఆడ శిశువును చెత్తకుప్పలో పడవేసి వెళ్లడంతో కాలనీకి చెందిన కొందరు చిన్నారులు క్రికెట్ ఆడుతూ అక్కడికి వెళ్లి చూడగా శిశువు కనిపించడంతో కాలనీవాసులకు సమాచారం అందించారు. దీంతో కాలనీవాసులు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు కాగా అప్పటికే శిశువు మృతి చెందినట్లు గుర్తించారు. రెండు కాళ్లు కుక్కలు పీకుతిన్నట్లు గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నల్లపు లింగయ్య వెల్లడి

## పథకం ప్రకారం హత్య.. నిందితుడు అరెస్ట్

**కేసు ఛేదించిన మద్దూర్ పోలీసులు**

**డీఎస్పీ నల్లపు లింగయ్య వెల్లడి**

**నారాయణపేట, మే 1 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో సంచలనంగా మారిన హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు ఏప్రిల్ 27వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఖాజీపూర్ గ్రామ శివారులోని తన పొలం వద్ద కోళ్ల షెడ్డు వద్ద ఉన్న హైమద్ అలియాస్ అహ్మద్ (42)ను అతని సడ్డకుడు మహమ్మద్ ఖాజాఅలియాస్ చెట్టుకింది ఖాజా(33) పథకం ప్రకారం హత్య చేసినట్లు తెలిపారు. నిందితుడు మృతుడి భార్యపై అనుచిత కోరికలు పెట్టడం, ఆమె నిరాకరించడం, అలాగే రూ.5 లక్షలు అప్పుగా అడిగినప్పుడు తిరస్కరించడం వల్ల ఇరువురి మధ్య విభేదాలు పెరిగినట్లు పేర్కొన్నారు. ఈకక్షతో మృతుడిని హత్యచేసి అతని భార్య, ఆస్తిని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో ముందుగానే ప్రణాళిక రచించినట్లు వెల్లడించారు. ఘటన రోజు మృతుడు –మిగతా4లో..

# సర్కారు బడిలో కార్పొరేట్ విద్య

- గ్రామీణ విద్యకు కొత్త దిశగా తెలంగాణ పబ్లిక్ పాఠశాల
- నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు ...
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్..
- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆకునూరి మురళి



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్, విద్యా కమిటీ చైర్మన్

**వంగూరు,మే 01 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను పటిష్టంగా చేసి గ్రామీణ విద్యార్థులకు సర్కారు బడుల్లో కార్పొరేట్ విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆకునూరిమురళి, నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ అన్నారు. వంగూరు మండలంలో విద్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా నిర్మాణంలో ఉన్న తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ పనులను రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆకునూరి మురళి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం ప్రత్యక్షంగా పనుల పురోగతిని పరిశీలించారు. మండలంలోని పోల్కంపల్లి, వంగూరు, గ్రామాల్లో నిర్మాణం జరుగుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ భవిష్యత్తులో గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక విద్య అందించే కేంద్రాలుగా రూపుదిద్దుకుంటున్నాయని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆకునూరి మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులలో నాణ్యత, వేగం, ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం పనులు కొనసాగుతున్నాయా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా తరగతి గదులు, లైబ్రరీ భవనాలు, సైన్స్, కంప్యూటర్ ప్రయోగశాలలు, విద్యార్థుల కోసం ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, క్రీడా మైదానాలు తదితర మౌలిక వసతుల నిర్మాణాలను సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆకునూరి మురళి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా పట్టణ స్థాయి విద్యా వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరిస్తోందని తెలిపారు. విద్యార్థుల విద్యకు ఎటువంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక వసతుల ప్రాధాన్యతగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేయాలని, ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక విద్యా వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పాఠశాలలు – మిగతా4లో..

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని విస్మరించాయి

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్



మే డే కార్యక్రమంలో మాట్లాడుతున్న గట్టు యాదవ్

**వనపర్తి రూరల్, మే 1, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ విస్మరించాయని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్ అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక నాయకుడు విజయ్ కుమార్ అధ్యక్షతన ఉత్సవాలు జరిపారు. స్థానిక రాజీవ్ చౌరస్తాలో బిఆర్‌టియు కార్మిక జెండా ఎగురవేసి అన్ని కార్మిక సంఘాల అధ్యక్ష,కార్యదర్శులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో కార్మిక మంత్రి లేకపోవడం సిగ్గుచేటైన అంశం అని ఎద్దేవా చేశారు. పట్టణములో ఉన్న హమాలీ,ఆటో యూనియన్, తోపుడు బండ్ల సంఘం, అన్ని సంఘాలను బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరంజన్ రెడ్డి,రావుల చంద్రశేఖర్ రెడ్డి ముందు ఉండి కార్మిక భవనాలు నిర్మించడం,కార్మిక సమస్యలు తీర్చడంలో అండగా ఉండడం చేతనే బిఆర్ఎస్ పార్టీకి అన్ని కార్మిక సంఘాలు అండగా నిలుస్తాయని వివరించారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్మిక సంఘాలు స్వీట్స్ పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, తిరుమల్,నీలస్వామి, నందిమల్ల రమేష్, మహేశ్వర్ రెడ్డి, సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము,ఇమ్రాన్, హారీఫ్, అస్లాం, స్టార్ రహీమ్, జె.శ్రీనివాసులు, సూర్యవంశం సత్యం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీత శైలేంద్ర సింగ్ సేవలు అభినందనీయం



తుల్జా భవాని అంబలి కేంద్రం ద్వారా ప్రజలకు సేవలు

**అమరచింత మే 1, ప్రభాతవార్త :** ప్రజలకు సేవ చేయడం దేవుడిచ్చిన వరమని వేసవి కాలంలో ప్రజలకు తుల్జా భవాని అంబలి కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు అంబలి తో పాటు మజ్జిగగీత శైలేంద్ర సింగ్ సేవలు అభినందనీయమని లలిత రామ్‌సింగ్ అన్నారు. అమరచింత మండలంలోని ధర్మాపూర్, చిన్న కడుమూర్ ప్రధాన రహదారిపై తన వ్యవసాయ క్షేత్రంలో తుల్జాభవాని అంబలి కేంద్రంను శుక్రవారం పరిశీలించారు.ఈసందర్భంగా తుల్జా భవాని అంబలి కేంద్రం నిర్వాహకులు గీత శైలేంద్ర సింగ్ మాట్లాడుతూ, వేసవికాలంలో మండుటెండలో ప్రజల దాహార్తిని తీర్చడానికి అంబలి కేంద్రం తో పాటు మజ్జిగను మట్టి పాత్రలో ప్రజలకు అందిస్తున్నానని తెలిపారు. గత 20 రోజులుగా ప్రజలకు సేవ చేస్తున్నానని మే నెల వరకు అంబలి మజ్జిగ అందిస్తానని తెలిపారు. మక్తల్, నర్వ, అమరచింత, ఆత్మకూర్ మండలాలకు వెళ్లే ప్రయాణికులు అంబలి కేంద్రాన్ని వినియోగించుకుంటున్నారు. ఇలాంటి సేవలు చేస్తున్న గీతా సైలేంద్ర సింగ్ చిన్న కడుమూరు సర్పంచ్ శివకుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పలువురు అభినందనలు తెలిపారు.

# దేవాలయానికి డమరుకం వితరణ



దేవాలయానికి డమరుకం వితరణ చేస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ మే1, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని బోలమల్ల గ్రామంలో గల పాండురంగ స్వామి దేవాలయానికి గ్రామవాస్తవ్యులు దక్షిణామూర్తి జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు కమ్మరి సతీష్ ఆధ్వర్యంలో పాండురంగస్వామి విగ్రహానికి డమరుకం వితరణ చేసినట్లుగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి ప్రభాతవార్తకు తెలిపారు. శుక్రవారం పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పాండురంగ స్వామి విగ్రహానికి గ్రామానికి చెందిన కమ్మరి సతీష్ కుటుంబ సభ్యులు డమరుకం ప్రత్యేకంగా తయారుచేయించి దేవాలయానికి వితరణగా అందజేయడం శుభపరిణామ ణి పలువురు పెద్దలు పేర్కొన్నారు.ఈసందర్భంగా డమరుకం ఇతర చేసిన కుటుంబ సభ్యులకు ఆలయ ప్రధానఅర్చకులు శ్రీధర్ జోషి పలువురు గ్రామ ప్రముఖులు తదితరులు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగారెడ్డి ప్రముఖులు భీమన్న ఆనంద్ గౌడ్ రాజశేఖర్ రెడ్డి తదితరులతో పాటుగా పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నారాయణపేట నుంచి కొత్త బస్సు సర్వీసులు

**నారాయణపేట, మే 1 ప్రభాతవార్త :** ప్రయాణికుల సౌకర్యార్థం నారాయణ పేట డిపో పరిధిలో కొత్తగా రెండు బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. నారాయణపేట నుండి మిర్యాలగూడకు ఎక్స్‌ప్రెస్ బస్సును ప్రవేశపెట్టారు. ఈ బస్సు నారాయణపేట నుంచి ఉద యం 6:45 గంటలకు బయలుదేరి మరికల్, మహబూబ్‌నగర్, కల్వకుర్తి, దేవరకొండ మీదుగా మధ్యాహ్నం 1:10 గంటలకు మిర్యాలగూడ చేరుకుంటుంది. అదే రోజు మధ్యాహ్నం 1:45 గంటలకు మిర్యాలగూడ నుంచి బయలుదేరి రాత్రి 8:00 గంటలకు నారాయణపేటకు చేరుకుంటుంది.అదేవిధంగా, నారాయణపేట నుంచి యాదగిరికి కూడా కొత్త సర్వీసు ప్రారంభించారు. ఈ బస్సు నారాయణపేట బస్టాండ్ నుండి రాత్రి 7:30 గంటలకు బయలుదేరి రాత్రి 9:00 గంటలకు యాదగిరి చేరుకుంటుంది. మరుసటి రోజు ఉదయం 4:40 గంటలకు తిరిగి బయలుదేరి ఉదయం 6:10 గంటలకు నారాయణపేటకు చేరుతుంది. ఈ సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. ఇక నారాయణపేట డిపో పరిధిలోని నారాయణపేట, మక్తల్, మరికల్ బస్ స్టేషన్లలో ఏజెంట్లుగా పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను నారాయణపేట డిపో కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

# వైభవంగా నరసింహ స్వామి మహారథోత్సవం

### భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం



నరసింహస్వామి వారి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట, మే 1 ప్రభాతవార్త :** నారాయణపేటలోని షోడశ బాహు లక్ష్మీనరసింహ స్వామి సహిత రాఘవేంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం మహారథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశేష పంచామృత అభిషేకం, పుష్పాలంకరణ, హరిదాసుల సంకీర్తనలు, భజనలు, పల్లకి సేవ నిర్వహించి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి.అనంతరం మహా రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవాన్ని జోషి, రఘు, ప్రేమాచారి శాస్త్రోక్తంగా వేద మంత్రాల నడుమ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహాచారి, అనిల్ దేశాయి, రాఘవేంద్ర సేవాసమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ గృహ ప్రవేశం

### ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి హాజరు



ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణపేట, మే1 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలంలోని మొగ్ధంపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై గృహాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుడు మొన్నప్పకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ గృహాల పథకం ద్వారా నిరుపేదలకు స్థిర నివాస సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషోర్,మాజీ జడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యగ్నేశ్వర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రవికుమార్, రాఘవేందర్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమే సమాజ అభివృద్ధికి మూల స్తంభం

### కష్టపడి పనిచేసే ప్రతి కార్మికుడికి గౌరవం ఇవ్వాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్



మహిళా కార్మికులను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్

**వనపర్తి, మే 1, ప్రభాతవార్త :** శుక్రవారం మే డే(మే 1) అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో డీఎస్పీ బాలాజీ నాయక్, జెడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఇతర కార్మికులను అధికారులు ఘనంగా సన్మానించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలోనే అత్యధిక పని దినాలు పనిచేసిన కార్మికురాలు విజయమ్మను కూడా సన్మానించారు. అలాగే ఐటీఐ విద్యార్థులకు ప్రతిభా పురస్కార పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల శ్రమే సమాజ అభివృద్ధికి మూల స్థంభమని అన్నారు. ప్రతి రంగంలో కార్మికుల పాత్ర అమూల్యమని తెలిపారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్మికుడికి గౌరవం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో కార్మికుల సహకారం కీలకమని చెప్పారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్మికుల చట్టాలపై వారిలో అవగాహన కల్పించి కార్మికుల హక్కులను కాపాడటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడమే వారికి ఇచ్చే గౌరవం అని తెలిపారు. జిల్లాలోని పరిశ్రమలు కూడా తమ వద్ద పనిచేసే కార్మికులకు మంచి వసతులు కల్పించాలని సూచించారు. అదేవిధంగా కార్మిక శాఖ అధికారులు జిల్లా నుంచి వలస వెళ్లిన వారిని జాతరలు, మరి ఏదైనా ఇతర వేడుకల సందర్భంగా వారు ఇక్కడికి వచ్చినప్పుడు వారిని కలుసుకొని వారికి కార్మిక చట్టాలపై అవగాహన కల్పించి కార్మిక శాఖ తరఫున అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు దృష్టికి వస్తే వారిని రక్షించాలని సూచించారు. డీఎస్పీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ కార్మికుల కృషి వల్లనే సమాజం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతి వ్యక్తి తన పని పట్ల నిబద్ధతతో ఉండాలని సూచించారు. కార్మికులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.క్రమశిక్షణ, శ్రమతో విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. కార్మికుల హక్కులను కాపాడటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐటిఐ కళాశాలకు సంబంధించిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న కోర్సులకు సంబంధించిన పోస్టర్, కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై, కార్మికులకు కల్పించే పథకాలపై రూపొందించిన బుక్లెట్ ను అధికారులు ఆవిష్కరించారు. జిల్లాకు చెందిన ఏ బీడీ లిక్కర్ పరిశ్రమలో 1600 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వారికి మంచి వసతులు కల్పిస్తున్న యాజమాన్యం తరఫున హాజరైన రీజనల్ మేనేజర్ ఉమాశంకర్‌ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి రవి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ హక్, ఐటిఐ విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, కార్మికులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కార్మికుల హక్కులకై పోరాడుదాం**

**చిన్న చింతకుంట, మే 1 ప్రభాతవార్త :** వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఐక్యంగా కార్మికుల హక్కులకై పోరాడాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం మే డే సందర్భంగా నెల్లి కొండి లో, మండల కేంద్రంలో టి ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మేడే సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి యాదగిరి, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కోల వెంకటన్నలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని వారు తెలిపారు. కార్మికుల పోరాట ఫలితమే 8 గంటల పని దినాలను సాధించుకున్నామన్నారు. లేబర్ కోడ్లను రద్దుచేసి పాత జీవోలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. బీడీ యజమాన్యాలు బీడీ కూలి పెంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు అడివన్న, ఎం.నరసింహ, కోళ్ల అంజన్న, నరసింహ, వెంకటేష్ గౌడ్, టిఎఫ్‌టియు నాయకులు ఉత్తమ్మ, చిన్నమ్మ ,జింకల రాజు, రాములు ,వీరేష్, నరసింహ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**కార్మిక విజయానికి సంకేతం మేడే**

**మదనాపురం, మే 1 ప్రభాతవార్త :** కార్మికలోకం సాగించిన ఐక్య పోరాటాలతో దక్కిన ఫలితానికి మేడే ప్రతి రూపమని, మదనాపురం సర్పంచ్ శారద రామకృష్ణ,రామన్ పాడ్ సర్పంచ్ ఆఫ్రీన్ బేగం, అంజద్‌అలీ, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మండల సీపీఎం అధ్యక్షుడు యం. వెంకట రాములు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనాపురం,రామన్ పాడ్, అజ్జకొల్లు,కార్మిక సంఘం ఆవరణలో జెండాను ఎగురవేశారు, కార్మిక కార్మికులకు మండల నాయకులు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 44 చట్టాలను మోదీ ప్రభుత్వం తొలగించి తీరని ద్రోహం చేసిందన్నారు.మేడే స్ఫూర్తితో ఐక్యపోరాటాలు సాగించి బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం నేర్పాలని, హక్కుల పునరుద్ధరణ కోసం మేడే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మహేష్, జగదీష్,ఉప సర్పంచ్ నాగరాజు, కోటకొండ వెంకటేష్,రాజి రెడ్డి, మణివర్ధన్,చెన్నయ్య, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరులో ఘనంగా మేడే సంబరాలు...**

**ఆత్మకూర్ మే 1, ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో సిఐటియు, ఏఐటియుసి, టి యు సి ఐ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు తదితరులు మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు నిరంతర పోరాటాలు కొనసాగించి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న నేపథ్యంలో కార్మికులు ఇప్పటివరకు పొందుతున్న ఫలాలను దూరం చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరో పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎనిమిది గంటల పని దినాలు సాధించుకునేందుకు కార్మికులు ఎర్రజెండా నీడలో నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ఎర్రజెండా ఎగురవేయగా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఎర్రజెండాను ఎగరవేసి మేడే ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మే డే స్ఫూర్తితో కార్మిక-కర్షక ఉద్యమాలు**

**దామరగిద్ద, మే 1 ప్రభాతవార్త :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా దామరగిద్ద మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను ఎగురవేసి మే డే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే సీపీఎం ఆధ్వర్యంలో క్యాతన్ పల్లి, దేశాయిపల్లి, కంసాన్‌పల్లి, పిడెంపల్లి, నర్సాపూర్, ఊడమల్‌గిద్ద, మల్రెడ్డిపల్లి, లక్ష్మీపూర్, ఆశన్‌పల్లి తదితర గ్రామాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, కార్పొరేట్ విధానాలు నశించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉడ్మామల్‌గిద్ద గ్రామంలో మద్దూరు ఏరియా కార్యదర్శి గోపాల్, కంసాన్‌పల్లిలో మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్, మండల కేంద్రంలో సీఐటీయూ మండల కార్యదర్శి జోషి పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్‌లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తూ కార్మికుల హక్కులను హరించేస్తోందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను బలహీనపరుస్తూ కనీస వేతనాలు అమలు చేయడం లేదని, ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని విమర్శించారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరల చట్టం తీసుకురావాలని రైతులు కోరుతున్నప్పటికీ, వ్యవసాయాన్ని కార్పొరేట్‌లకు అప్పగించే విధంగా నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగాన్ని దూరం చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ రైతు-కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేశాయిపల్లి సర్పంచ్ లాలప్ప, రామకృష్ణ, శివకుమార్, విజయ్ బాబు, ప్రకాష్, హన్మంతు, నర్సింహా, బాల్‌రాజ్, శ్రీనివాస్, ఖాజా తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధనకై ఉద్యమించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ పిలుపు**

**కొల్లాపూర్, మే1 ప్రభాతవార్త :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం వ్యవస్థ పై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ ఎండి ఫయాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన 141వ మే డే ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.ఎన్నో ఉద్యమాలు త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను నేడు ప్రపంచీకరణ చేతుల్లో కీలుబొమ్మగా మారిన ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని వాటి రక్షణ కోసం జరిగే పోరాటంలో కార్మికులంతా ఎర్రజెండా నీడలో ప్రభుత్వాలపై తెగించి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సరిగ్గా 140 సంవత్సరాల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసే పన్నెండు గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఫయాజ్ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు,జిల్లా కౌన్సిల్ సభ్యులు జి.కురుమయ్య, కొల్లాపూర్ పట్టణ కార్యదర్శిఎండియూసుఫ్,యూనియన్ నాయకులు సత్యం, గంగన్న,సత్యనారాయణ,చేపలశేఖర్,జి.వెంకటస్వామి,రామకృష్ణ, జూపూడి శంకర్ నారాయణ, కల్వకోలు గ్రామ కార్యదర్శి సంఘం కృష్ణ, బీరయ్య,ఎండి బాబు,ఎండి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



కార్మిక జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న కార్మిక నేత



మేడే దినోత్సవ వేడుకల్లో కార్మికులు, నాయకులు



మేడే ఉత్సవాలు జరుపుకుంటున్న టియుసిఐ నాయకులు



మేడే దినోత్సవ వేడుకల్లో కార్యకర్తలు



మేడే దినోత్సవ వేడుకల్లో సిపిఐ నాయకులు

# కార్మికులే దేశానికి నిజమైన శక్తి..

**హక్కుల కోసం ఐక్య పోరాటమే మార్గం!**

**మేడే స్ఫూర్తితో ధన్వాడ-మరికల్‌లో ఘన వేడుకలు**

**ఎనిమిది గంటల పనిదినం కోసం జరిగిన పోరాటాల్ని గుర్తుచేసిన నాయకులు**

**ధన్వాడ, మే 1 ప్రభాతవార్త ధన్వాడ :** మరికల్ మండలాల్లో 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా ధన్వాడ మండలం పాతపల్లి గ్రామంతో పాటు మండల మండల కేంద్రమైన ధన్వాడ /మరికల్‌లో కార్మికులు, రైతులు భారీగా పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సముచిత వేతనాలు, భద్రతా చర్యల కోసం ఐక్యంగా పోరాడాలని వివిధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ధన్వాడ మండలం పాతపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగోలో ప్రారంభమైన మే డే ఉద్యమం కార్మికుల జీవితాల్లో కీలక మలుపు తిప్పిందని గుర్తు చేశారు. నిరంతర శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు చేసిన పోరాట ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం ప్రపంచవ్యాప్తంగా అమల్లోకి వచ్చిందన్నారు.మే డే కేవలం ఒకరోజు కాదని, కార్మిక వర్గ పోరాట స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీసంఘం నాయకులు జి.కృష్ణయ్య, వై. రాజు,కార్మికసంఘం నాయకులు జి.గణేష్, వై.నర్సింలు,



ధన్వాడ మండల కేంద్రంలో జిపి కార్మికుల మేడే దృశ్యం



పాతపల్లిలో మేడే కార్మిక దినోత్సవం

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మండల నాయకులు, సర్పంచ్ కె.టెరప్ప,ఉపసర్పంచ్ అనిత,తెలుగు రామాంజనేయులు, వార్డు సభ్యులు, పీడీఎస్‌యూ నాయకులు మహేష్,కుజురూత్ అలీ , గోవర్ధన్, దేవా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ధన్వాడ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షుడు బాలకృష్ణ జెండా ఆవిష్కరించారు. కార్మికులే దేశ ఆర్థిక అభివృద్ధికి వెన్నెముక అని పేర్కొంటూ, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని, కనీస వేతనాలు, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, మహిళా ఇతర కార్మికులు పాల్గొన్నారు.ఇక మరికల్ మండల కేంద్రంలోని సంత బజార్ కూడలిలో టి యు సి ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ మడ్డి రాజన్న అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. రామాంజనేయులు మాట్లాడుతూ, గ్లోబలైజేషన్ నేపథ్యంలో ఉత్పత్తి పెరిగినా కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల సంపద పెరుగుతున్నప్పటికీ కార్మిక వర్గం సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని విమర్శించారు. హక్కుల సాధనకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి. బాలయ్య, రిక్షా బాలయ్య, మేకలి రాజు, మోహన్, సరోజ, కురుమక్క, తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా ధన్వాడ, మరికల్ ప్రాంతాల్లో మే డే వేడుకలు కార్మికుల ఐక్యత, పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా జరిగాయి.

# కార్మికుల శ్రమను గౌరవిద్దాం : జడ్జి సాయిమనోజ్

### అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

**నారాయణపేట, మే 1 ప్రభాతవార్త :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట మున్సిపాలిటీ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రిన్సి పాల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జడ్జి బి. సాయి మనోజ్ మాట్లాడుతూ, మే 1ను కార్మికుల శ్రమను గౌరవించేందుకు, వారి హక్కుల కోసం పోరాడిన వారిని స్మరించు కునేందుకు జరుపుకుంటామని తెలిపారు. కార్మికుల ఐక్యత, పోరాట స్ఫూర్తికి ఈ రోజు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని, శ్రమ దోపిడీని నిరోధించే హక్కు, సరైన పనికి సరైన వేతనం వివక్ష నుంచి రక్షణ వంటి హక్కులపై కార్మికు లు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గుర్తింపు లేని కార్మిక సం ఘాలకు కూడా ఈ హక్కులు వర్తిస్తాయని తెలిపారు.ప్రస్తుతం కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చట్టపరమైన అవగాహన అవసరమని, ఎనిమిది గంటల పని కోసం జరిగిన చారిత్రక పోరాటం ప్రాముఖ్యతను గుర్తు చేశారు. అదేవిధంగా, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మీపతి గౌడ్ మాట్లాడు తూ న్యాయ సలహాల కోసం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు . ఈ కార్యక్రమంలో మంజుల (వైస్ ఛైర్‌పర్సన్), మొహమ్మద్ అజీమ్ (మేనేజర్), బి. బలరాం (సిఐటియు జిల్లా కార్యదర్శి), నందీశ్వర్ (హెడ్ కానిస్టేబుల్), మున్సిపాలిటీ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.




న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి బి.సాయి మనోజ్

## మున్సిపల్ కార్మికులకు నా పూర్తి సహకారం

**వారి సేవలు ఎనలేనివి: 40వ డివిజన్ కార్పొరేటర్ సీబీ శ్రీ పూజిత**



మున్సిపల్ కార్మికులను సన్మానించిన సీబీ శ్రీ పూజిత

**మహబూబ్‌నగర్, మే 1, ప్రభాతవార్త :** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికుల సేవలు ఎనలేనివని 40వ డివిజన్ కార్పొరేటర్ సీబీ శ్రీ పూజిత అన్నారు. మేడే సందర్భంగా శుక్రవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్ క్రిస్టియన్ కాలనీలో పలువురు మున్సిపల్ కార్మికులను కార్పొరేటర్ సిబి శ్రీపూజిత శాలువాలతో ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సీబీ శ్రీ పూజిత మాట్లాడుతూ ఎండనక, పగలనక మున్సిపల్ కార్మికులు నిరంతరం విధుల్లో ఉంటూ ప్రజలకు తమవంతు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్మికుల సేవలు అమోఘమని అన్నారు. మున్సిపల్ కార్మికులను సన్మానించుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు ఎల్లప్పుడూ నావంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

**వ్యవసాయ శాస్త్రవేత్తలు**

**చిన్న చింతకుంట, మే 1 ప్రభాతవార్త :** రైతులు తాము పండించే పంటలకు సేంద్రియ ఎరువులు వాడడం వల్ల చీడపీడల దూరం కావడంతో పాటు భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా. అర్చన, డా. కళ్యాణి తెలిపారు. శుక్రవారం లాల్‌కోటలోని రైతు వేదికలో వ్యవసాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం దెబ్బతిని పంట దిగుబడి తగ్గుతుందని తెలిపారు. నేల స్వభావాన్ని బట్టి పంటలు సాగు చేసుకోవాలన్నారు. మొక్కజొన్న సాగు వల్ల భూసారం దెబ్బతింటుందని రైతులకు సూచించారు. రైతులు నూనె గింజల పంటల సాగుపై దృష్టి పెట్టాలని వారు తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్ ఖన్నా, సర్పంచ్ గోపాల్, ఉప సర్పంచ్ రవికుమార్, ఏఈఓ అనిల్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తిని కొనసాగిస్తాం



మేడే ఉత్సవాలు జరుపుకుంటున్న కార్మికులు

**బిజినేపల్లి, మే 1 ప్రభాతవార్త:** మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లపై భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ అన్నారు. మండల కేంద్రంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఐకెపి వివోఏలకు ఆశ వర్కర్లకు అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలుచేయాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు భారంగా జీవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మేడే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఐక్య ఉద్యమాలకు నాంది పలుకుతామని అన్నారు. మేస్త్రీ సంఘం నాయ కులను బిఆర్ఎస్ నాయకులు నెల్లికంటి మహేష్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. మత్స్యకారుల సంఘం నాయకులు తుమ్మల అల్లోజి, మాజీ ఎంపీపీ రాములు ఎండీ గఫూర్ , సీనియర్ నాయకులు సుధాకర్ ,వెంకటేష్ జస్వంత్, జయమ్మ, రాములు, పార్వతమ్మ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారి సురక్షితం కావాలి...

**బాలికల భద్రతపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అప్రమత్తత పెంచాలి**

**వనపర్తి, మే 1,ప్రభాతవార్త :**వనపర్తి జిల్లా భరోసా కోఆర్డినేటర్ శిరీష, వారి సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) రాజేష్ మీనా, ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో బాలలపై జరుగుతున్న పోక్సో నేరాల కేసుల వివరాలు భరోస సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాలలు, చిన్నపిల్లలు, మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఫోక్సో కేసుల బాధిత పిల్లలకు, మహిళలకు భరోసా అంటే ధైర్యం నమ్మకం కలిగే విధంగా నిర్వహించి వారికి నమ్మకం కలిగే విధంగా అవగాహన కల్పించి ఫోక్సో కేసులు నివారించేందుకు మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని భరోసా కోఆర్డినేటర్ సిబ్బందికి అదనపు ఎస్పీ సూచించారు.

## రైతన్నలు శాస్త్రవేత్తల సలహాలు పాటించాలి

**బిజినేపల్లి, మే 1 ప్రభాతవార్త:** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రొ॥ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త కడ సిద్ధప్ప సూచించారు. పాలెం గ్రామంలో ప్రొ॥ జయశంకర్ తెలంగాణ విశ్వవిదాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతు అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అధునాతన వ్యవసాయంపై అవగాహన కల్పించి చైతన్యవంతుల చేయడం ద్వారా రైతులు పంటలో మంచి దిగుబడి సాధించడమే లక్ష్యమన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనల మేరకు రసాయనికఎరువులను, పురుగుల మందులను తగ్గించి పంట పండించడం రైతులకు ఎంతో లాభదాయకమని చెప్పారు. తక్కువ యూరియా వాడకంతో సాగు ఖర్చు తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. అవసరం మేరకు మాత్రమే రసాయనాల వినియోగించడం వల నేల తల్లి సారాన్ని కపాడిన వల్లమవువుతామని చెప్పారు. ఏవో కమల్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఎరువుల దుకాణాల్లో కొనుగోలు చేసిన విత్తనాలకు ఖచ్చితంగా రశీదు తీసుకోవాలని, పంట పూర్తయ్యే వరకు దానిని భద్రపరుచుకోవాలని తెలిపారు. సాగు నీటిని ఆదా చేసి భవిష్యత్ తరాలకు అందించడం మన అందరి బాధ్యత అని చెప్పారు. పంట మార్పిడిని పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని సూచించారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కపాడాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త పార్వతి, వెటర్నరీ డా. పవన్ కుమార్, ఏఈవోలు కిషోర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చెన్న కేశవ విగ్రహ ప్రతిష్టాపన

**దైవచింతలతోనే మానసిక ప్రశాంతత**

**మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాస రావు**

**లింగాల,మే1,ప్రభాతవార్త:** దైవచింతలతోనే మానసిక ప్రశాంత చేకూరుతుందని, ప్రతి దైవభక్తి కలిగి ఉండాలని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని అవుసలికుంట గ్రామంలో చెన్నకేశవ ఆలయంలో చెన్న కేశవ విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య జరిగిన చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ముఖ్యతిథిగా హాజరైన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసరావు చెన్నకేశవ స్వామి మూలవిరాటును, సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని పూజలను చేశారు. మానవుడు మంచిని ఆస్వాదించి చెడును వదిలి శాంతి సన్మార్గం వైపు పయనించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. భక్తి భావం అలవర్చుకున్నప్పుడేశాంతియుత సమాజం నెలకొంటుందన్నారు. ఆయనను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. భక్తులతో గర్భగుడిలోని మూల విరాట్‌ను ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## అమరుల ఆశయాలను సాధిస్తాం

**మున్సిపల్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్**

**జడ్చర్ల, మే 1, ప్రభాతవార్త:** 140వ మే డే సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాల వద్ద సిఐటియు జెండాను కావేరమ్మ పేటలో కార్మికురాలు జంగమ్మ, బాదేపల్లి కార్యాలయం ముందు అధ్యక్షురాలు ఇందిరమ్మ ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పాలడుగు సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా కార్మికుల కనీస వేతనాలు అమలు చేయకుండా పిఆర్‌సి ని అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. మున్సిపల్ కార్మికుల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి నేతాజీ చౌరస్తా వరకు ర్యాలీగా కార్మికులు పెద్ద ఎత్తున వెళ్లి ఆటపాటలతో మేడే జిందాబాద్, ప్రపంచ కార్మికులు ఏకంకండి, అనే నినాదాలతో ర్యాలీ సాగిందని, అనంతరము మున్సిపల్ కార్యాలయం ఆవరణలో, మునిసిపల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని కార్మికులందరూ కలిసి ఆయనకు నివాళులర్పించారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. నరసింహులు టీచర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో యూనియన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. కృష్ణ, అధ్యక్ష, కార్యదర్శులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేష్, కోశాధికారి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు శివలీల, అంజమ్మ, స్వరూప, యాదయ్య, గిద్ద శంకర్, ఎండి కరీం జంగయ్య, కృష్ణమోహన్, కేశవులు, బొల్లె రాజు, కిరణ్, వెంకటయ్య, యాదమ్మ, వెంకటమ్మ, మొగులమ్మ అనూష, చంద్రకళ, అరుణ, 80 మంది కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికుల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలు

**కార్మికుల కృషితోనే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యం**

**నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ**

**మేడే వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



కార్మిక శాఖ బుక్లెట్ ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

**గద్వాల మే 01, ప్రభాతవార్త :** సంఘటిత, అసంఘటిత కార్మికుల కృషితోనే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యమవు తుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మేడే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి కార్మికులు ఎంతో బాధ్యతతో పని చేస్తుంటారని, వారి హక్కులను కాపాడేందుకు, సేవలకు గుర్తుగా ప్రతి ఏటా మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఇచ్చే లేబర్ కార్డులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, రెన్యువల్ చేసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం నుంచి అందే పథకాలకు అర్హత కోల్పోవాల్సి వస్తుందన్నారు. పని ప్రదేశంలో మహిళలపై వివక్ష, లైంగిక వేధింపుల నివారణకు ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు అవసరమైన న్యాయ సహాయం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఐటిఐ, ఏటిసి విద్యార్థులకు సాంకేతికాభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలంపూర్ నియోజకవర్గంలో కూడా త్వరలో ఏటీసీ కేంద్రం ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో తరచు జాబ్ మేళాలు నిర్వహిస్తుండడంతో నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత తమకు ఉద్యోగాలు ఎక్కడ వచ్చిన చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పలు అంతర్జాతీయ వెబ్సైట్లో ఉద్యోగాలకై రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఆయా విదేశీ భాషలు నేర్చుకొని, మంచి వేతనాలతో అక్కడ ఉద్యోగాలు పొందవచ్చన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతలో నైపుణ్యాభివృద్ధి, కమ్యూనికేషన్స్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు ఉంటేనే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. ఎవరైనా సరే ప్రభుత్వం నుంచి తీసుకునే వివిధ రుణాలను సొంత అవసరాలకు ఖర్చు పెడితే లాభం లేదని ఏవైనా వృత్తులు, వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన బుక్లెట్లను కలెక్టర్ పలువురు జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు, పరిశ్రమల యాజమాన్యాలకు అవార్డులు అందజేశారు. పలువురు కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధి రాజేందర్, సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్, జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డీఈవో విజయలక్ష్మి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి నూకరాజు, ఇతర అధికారులు, కార్మికులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫోస్టర్ కేర్ కార్యక్రమం




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల మే 01, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దత్తతః, ఫోస్టర్ కేర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం కల్పించడంలో దత్తత, ఫోస్టర్‌కేర్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా దత్తతకు సంబంధించిన చట్టలపై అలాగే సెంట్రల్ ఆడప్షన్ రిసోర్స్ అతారిటీ పాత్ర, జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం, 2015 లోని ముఖ్య అంశా లను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా దత్తత, ఫోస్టర్ కేర్ పై ఉన్న అపోహలు తొలగించబడ్డాయి. ఈ కార్యక్రమం బాలల సంరక్షణను బలోపేతం చేయడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, ప్రతి బాలుడు సురక్షితమైన, ప్రేమతో కూడిన కుటుంబంలో పెరగాల్సిన హక్కును ప్రోత్సహించే ముఖ్య వేదికగా నిలిచింది. అదనంగా, పిల్లలను దత్తత తీసుకున్న తల్లిదండ్రులు దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు దత్తత ప్రక్రియ, అవసరమైన అర్హతలు, చట్టపరమైన విధానాల గురించి వివరించారు. దత్తత ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు అందించడంలో మనమంతా భాగస్వాములు కావాలి” అని అన్నారు. అలాగే, దత్తతకు సంబంధించిన దరఖాస్తులు తప్పనిసరిగా మిషన్ వాత్సల్య వెబ్‌సైట్ ద్వారానే నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, డీఎం అండ్ హెచ్ఓ సంధ్య కిరణ్మయి, జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఐసీపీఎస్ సిబ్బంది రవి, సురేష్, పద్మ, ప్రకాష్ సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పదో తరగతి పాఠశాల టాపర్లకు ఘన సన్మానం




పాఠశాల టాపర్లను సన్మానిస్తున్న దృశ్యం

**దేవరకద్ర, మే 1 ప్రభాతవార్త:** ఒక తల్లి తమ పిల్లలను ఎలా మర్చిపోదో, మా తపోవన్ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులను ఉపాధ్యాయులు ఎప్పటికీ మర్చిపోరని తపోవన్ పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకద్ర మండల కేంద్రంలోని డోకూరు సమీపంలో గల తపోవన్ పాఠశాలలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టాపర్ విద్యార్థులకు శాలువలు కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మా పాఠశాలలో చదివిన విద్యార్థి శిరీష ఇంటర్మీడియట్ లో 440కు గాను 437 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకును సాధించింది. కాబట్టి ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలన్నారు. భవిష్యత్తులో మీకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తపోవన్ పాఠశాల సిబ్బంది ఎప్పుడూ మీకు అండగా ఉంటుందన్నారు. దేవరకద్ర మండలంలోనే ఐఐటి స్థాపించిన ఘనత మా తపోవన్ పాఠశాలకు దక్కుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల సిబ్బంది విద్యార్థుల విజయానికి అభినందనలు తెలుపుతూ తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన విద్యార్థిని వైష్ణవి 564 మార్కులు, కరుణా శ్రీ 560, జనని 557, చేతన్ రెడ్డి 552, దీక్షి త 551 మార్కులు సాధించడం జరిగింది. అలాగే మొత్తం విద్యార్థుల్లో 19 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం జరిగిందన్నారు. మొత్తం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నరసింహులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు పరిశీలించిన కలెక్టర్


- లబ్ధిదారుల ఎంపిక వెంటనే పూర్తి చేయాలి...
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 01 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో వెనుక నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని పేదలకు గృహ వసతి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం కింద నిర్మాణంలో ఉన్న యూనిట్ల పనుల స్థితిగతులను విభాగాల వారీగా కలెక్టర్ పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై హౌసింగ్ పిడితో కలెక్టర్ ఆరా తీశారు. ఇంకా పూర్తికాని పనులపై అధికారులను ప్రశ్నిస్తూ, ఆలస్యం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ డిపో వద్ద నిర్మితమైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు ఇళ్ల సమయానికి అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కాంట్రాక్టర్ ఇటీవలే మరణించిన కారణంగా ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల ఏర్పాటు పనులను ఎలా పూర్తి చేయాలనే అంశంపై అధికారులకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని హెచ్చరించారు. నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. 6 బ్లాకుల్లో నిర్మించిన 192 ఇండ్లను అన్ని అర్హతలు గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించేలా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ సంగప్ప, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు ఇళ్ల పొసీడింగ్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



మణిగిళ్లలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దమందడి, మే 1 ప్రభాతవార్త :** పెద్ద ముందడి మండల పరిధిలోని పాముర్రెడ్డిపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అందజేసినట్లు స్థానిక సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలం తెలిపారు. శుక్రవారం పెద్దమందడి మండలం కేంద్రంలో రైతు వేదికల ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పామ్రేడ్పల్లి గ్రామానికి చెందిన నలుగురికి ఇందిరమ్మ ఇండ్ల ప్రెస్టేజ్ పత్రాలను అందజేసినట్లు వారు తెలిపారు. అదేవిధంగా స్కూల్ తండాలో అమృత్ మన్నెమ్మ మూడవ భామిని లకు కూడా ప్రొసీడింగ్ పత్రాలు అందజేసినట్టు మన్యం తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ గ్రామ సర్పంచ్ మధిర, మంజుల, శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇందిరా, లక్ష్మారెడ్డి, స్కూల్ తాండ గ్రామ సర్పంచ్ మన్నెం తదితరులు పాల్గొన్నారు.

**మణిగిల్లలో....** పేదలకు ఇళ్ల మంజూరు చేసే బాధ్యత తమదేనని స్థానిక ఎమ్మెల్యే తడిమేగా రెడ్డి అన్నారు. పెద్దమందడి రైతు వేదికను మణిగిల గ్రామ ఇందిరమ్మ జిల్లా లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి చేతుల మీదుగా ఇల్లు మంజూరు పత్రాలు అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇల్లు కొరకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకోవాలని లబ్ధిదారులను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు శివ, మణిగిల్ల మాజీ సర్పంచ్ ముప్పూరి మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



మండల టాపర్లను సన్మానించిన విప్ యెన్నం

## కోయిల్ కొండ మండల టాపర్‌లకు విప్ యెన్నం సన్మానం

**మహబూబ్‌నగర్,/కోయిలకొండ,మే1,ప్రభాతవార్త :** ఐఐటీ లక్ష్యంగా శతశాతం కార్యక్రమం లో భాగంగా మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి శిక్షణా శిబిరంలో పాల్గొని పదవతరగతి ఫలితాల్లో కోయిల్ కొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన అంజమ్మ జిల్లా ఉన్నతపాఠశాల, పార్పల్లి 554 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. రెండవ స్థానంలో సాయి స్ఫూర్తి 547మార్కులు జిల్లా ఉన్నతపాఠశాల, సూరారం విద్యార్థులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ, వంశీలత, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం



శివ పార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

**చిన్నచింతకుంట,మే 1 ప్రభాతవార్త :** మండలంలోని కురుమూర్తి గ్రామ సమీపంలో గల శ్రీ వీరభద్ర కాళీ శివాలయం వార్షికోత్సవ సందర్భంగా శ్రీ శివపార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని శివ నారాయణ గురు స్వామి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండుగగా జరిపించారు. అంతకుముందు ఆలయంలో గణపతి హోమం, రుద్రాభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ స్వామి, నాగలక్ష్మి, పావని, జగదీష్, రఘు, నర్సోజి తదితరులు పాల్గొన్నారు.

## సీత రాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**పెద్దమందడి,మే1 ప్రభాతవార్త :** పెద్దమందడి మండల పరిధిలోని మణిగిల్ల కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకుడు సీతారాములు గౌడ్ ఇట్టే ఇటీవలే గుండెపోటుతో అకాల మరణం చెందారు. విషయాన్ని మణిగిల్ల కాంగ్రెస్ నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటానని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, మణిగిల్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**రేవల్లి,మే 1 ప్రభాతవార్త :**రేవల్లి మండల పరిధిలోని తల్పునూర్, ఏదుల మండలం, చెన్నారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని రేవల్లి కార్మిక సంఘం అధ్యక్షులు మల్లేష్ ఆవరణలో జెండాను ఎగురవేశారు. కార్మికులకు మండల నాయకులు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 44 చట్టాలను మోదీ ప్రభుత్వం తొలగించి తీరని ద్రోహం చేసిందన్నారు. మేడే స్ఫూర్తితో ఐక్యపోరాటాలు సాగించాలని గుణపాఠం నేర్పాలని, హక్కుల పునరుద్ధరణ కోసం మేడే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమలి సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి నూతన కమిషనర్‌గా ఎన్.శంకర్ బాధ్యతలు స్వీకారం



బాధ్యతలు స్వీకరించిన ఎన్.శంకర్

**నారాయణపేట, మే 1 ప్రభాతవార్త :** నారాయణపేట పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా ఎన్. శంకర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజా సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పని చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ మంజూరు చేయాలి

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్**

**మహబూబ్‌నగర్, మే1, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డును మంజూరుచేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కో కన్వీనర్ డా. బండి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్‌లో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నెల రోజుల పాటు బస్సు పాసు సౌకర్యం కల్పించడం సంతోషకరమన్నారు. ఆర్ఎన్ఐ/పీఆర్జీఐ నెంబర్ కలిగిన ప్రతి పత్రికకు కార్డులు ఇవ్వాలని కోరారు. అవసరమైతే జీవోను సవరించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడిగా కొనసాగిన వాకిట అశోక్ కుమార్ రాజీనామాను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యత్వాలను రెన్యూవల్ చేయడంతో పాటు నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. సీనియర్ జర్నలిస్టు, ఫెడరేష రాష్ట్ర నాయకులు మంగళగిరి యాదగిరి, ఫౌండర్ మెంబర్, జిల్లా కోశాధికారి ఏముల నర్సిములు, రాష్ట్ర కమిటీ సభ్యుడు మహ్మద్ రఫీ, జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్, మోయిజ్, సీనియర్ జర్నలిస్ట్, రాష్ట్ర నాయకులు ఎండి రఫీ, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్ష కార్యదర్శులు రమాకాంత్ రెడ్డి, ఎల్.నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు సుకుమార్, మ్యాతరి దాసు, దిలీప్ కుమార్, చందు, మిట్టమీది బాలరాజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

01ఎంబిఎన్ఆర్ 54: సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి పురోగతి సాధించాలి

**గద్వాల మే 01, ప్రభాతవార్త :** ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసి సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాపుపనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షసమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మంజూరైన ఇళ్లు, గ్రౌండింగ్, పనుల పురోగతి, నిర్మాణ దశలు, ఇంకా ప్రారంభం కాని ఇళ్లపై తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలో చివరిస్థానంలో ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పురోగతిని వేగవంతం చేసి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళవారం, గురువారం ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి లబ్ధిదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మొదటివిడతలో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకురాని వారి మంజూరీలను రద్దుచేసిన చోట, వారి స్థానంలో అర్హులైన కొత్త వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీలను సంప్రదించి ఆసక్తి కలిగిన అర్హులను గుర్తించాలన్నారు. మార్క్ అవుట్ నుంచి బేస్‌మెంట్, స్లాబ్ దశల ద్వారా ఇల్లు పూర్తయ్యే వరకు ప్రతి దశను కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తూ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరును ఎంపీడీఓలు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని సూచించారు. ఐహెచ్ఎల్ టాయిలెట్లకు సాంక్షన్ ఆర్డర్లు వెంటనే జారీ చేసి, ఇల్లు పూర్తయ్యే సమయానికి టాయిలెట్ నిర్మాణం కూడా పూర్తయ్యేలా అధికారులు లబ్ధిదారులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లింపులు జరగాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఓ మూసాయిదా బేగం, ఆయా మండలాల ఎంపీడీఓలు, హౌసింగ్ డి.ఈలు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



గృహప్రవేశం చేసిన దంపతులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, మే 1 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధి పొందిన పేద కుటుంబాల కలలో ఆనందం వెల్లివిరిసిందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, గృహప్రవేశ లబ్ధిదారులు వాకిటి లావణ్య నాగేష్‌లకు శుభాకాంక్షలు తెలిపి, కుటుంబ సభ్యులకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నూతన వస్త్రాలు అందజేశారు. ఈసందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన గృహ సౌకర్యంతో ఎన్నాళ్లుగానో ఉన్న కల సాకాకారం కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారన్నారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ఇంతకాలం అద్దె ఇళ్లలో కష్టాలలో జీవించిన తమకు ఇప్పుడు సొంత ఇల్లు కలగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం తమ జీవితాల్లో వెలుగులు నింపిందని, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపల్లి సర్పంచ్ లక్ష్మీ ఆంజనేయులు, ఉప సర్పంచ్ కవిత నాగేశ్వర్ రెడ్డి, బోయ రాములు, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్ రెడ్డి, రాజు, నరేష్ కుమార్ రెడ్డి, లక్ష్మీపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది

**శ్రీశ్రీశ్రీ మదన వేణుగోపాలస్వామి జాతర సందర్భంగా కబడ్డి పోటీలు**

**కొల్లాపూర్, మే1 ప్రభాతవార్త :** శ్రీశ్రీశ్రీ మదన వేణుగోపాలస్వామి జాతర సందర్భంగా మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఫైనల్‌లో జటప్రోలు జట్టు వెలగొండపై అద్భుతంగా ఆడి విజేతగా నిలిచింది. మూడురోజులపాటు జరిగిన కబడ్డి పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20.000 జయప్రోలు గ్రామానికి, రెండోవ బహుమతి రూ.10.000 వెలగొండ గ్రామానికి, మూడవ బహుమతి రూ.5000 కుడికిల్ల గ్రామానికి జటప్రోలు గ్రామానికి చెందిన జస్వంత్ రెడ్డికి బెస్ట్ రైడర్గ రూ.3000 లను, కప్ బహుమతులను మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్, సర్పంచ్ సులిగిరి పద్మమ్మ కృష్ణయ్య, మాజీ వైస్ ఎంపిపి భీమ్ రెడ్డి, ముఖ్యనాయకులు నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జటప్రోలు గ్రామ అధ్యక్షుడు జమ్ములు కలిసి విజేత జట్టుకు శుభాకాంక్షలు తెలిపి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్ , సర్పంచ్ పద్మమ్మ కృష్ణయ్య, మాజీ వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, ముఖ్య నాయకులు నాగిరెడ్డి, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రెసిడెంట్ జమ్ములు , సెక్రెటరీ సలీం, యువకులు, యువ నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ బసవేశ్వర స్వామి రథోత్సవం

**నారాయణపేట, మే 1 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలోని శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం రుద్రాభిషేకం, అష్టోత్తర పూజలు, మహామంగళహారతి, నైవేద్యం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సాయంత్రం 6 గంటలకు స్వామివారి రథోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరశైవ సద్భక్తులు స్వామివారి కృపాశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త బుస్సయ్య స్వామి, మంజునాథ్, బాల్ లింగం, సంగు, కన్న శివకుమార్, భారత్, రవి, పవిత్ర, ప్రమీల, పార్వతి తదితరులు, మహిళలు, వీరశైవ సమాజ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మనగిల్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెద్దమందడి, మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మణిగిల గ్రామంలో శుక్రవారం ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. కాంటలో సమస్య ఉండకుండా ఎప్పటికప్పుడు చార్జింగ్ పెడితే సమస్య లేకుండా కాంటలు అందుబాటులో ఉంచాలని వారు తెలిపారు. నిరంతరం హమాలీలకు రైతులకు సకాలంలో అందే విధంగా చూడాలని అదేవిధంగా లావు వడ్లను త్వరగా కాంటా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులు ఏపీఎం సద్గురు నాయక్, సిబ్బంది సీసీలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ సివి ఆనంద్‌ను కలిసిన శ్రీనివాస్ గౌడ్

**వెల్దండ, మే 01 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త కొమ్ముగోని శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని అన్నారు. అనంతరం అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ ఫార్మర్ కౌన్సిల్ చైర్మన్ భూపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎంపీ వై వి సుబ్బారెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అరకోర గన్నిబ్యాగులు..

# అరిగోస పడుతున్న రైతులు

**నర్వ, మే1 ప్రభాతవార్త :** నర్వ మండలంలో వరి కొనుగోలు కేంద్రాలకు అరకోర గన్ని బ్యాగులు సరఫరా అవుతున్నాయి. దీంతో రైతులకు పూర్తిస్థాయిలో అందక అరిగోస పడుతున్నారు. మండలంలో మహిళాసమాఖ్య (ఐకెపి), 3ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పిఎసిఎస్) ఆధ్వర్యంలో 9 మొత్తం 12 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రైతులు పంట కోసి 20 నుంచి 25 రోజులు గడుస్తున్నా గన్ని బ్యాగులను అందజేయకపోవడంతో అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. ఇప్పటివరకు 30 శాతం మాత్రమే రైతులు గన్ని బ్యాగులు తీసుకున్నారని ఇంకా 70 శాతం రైతులకు గన్ని బ్యాగులు అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఎసిఎస్ సిబ్బందిని, సంబంధిత అధికారులను సంప్రదిస్తే అప్పుడూ, ఇప్పుడు వస్తాయంటూ సరైన సమాధానం చెప్పలేక దాట వేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. శుక్రవారం నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రానికి దాదాపు వందమంది రైతులు గన్ని బ్యాగులకు రాగా 50 మందికి మాత్రమే పాతవి, చినిగిన గన్ని బ్యాగులు పంపిణీ చేసి చేతులు దులుపేసుకున్నారు. మిగతా రైతులు సహకార సంఘం సిబ్బంది, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే మరో 11 కేంద్రాల్లో దారుణ పరిస్థితి ఉంది. మరోవైపు రైస్ మిల్లు యజమానులు ధాన్యం తేమ శాతం ఎక్కువగా ఉందని కిలో నుంచి ఐదు కిలోల వరకు తరుగు తీస్తు రైతుల నోట్ల మట్టి కొడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇంకో పక్క వడ్లు నింపిన మిల్లులకు తరలించాలంటే లారీలు రాక ఒకవేళ వచ్చినా లారీల యజమానులు, డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతుల నుంచి రెండు నుంచి మూడు వేల రూపాయలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.



వ్యవసాయ కార్యాలయం ముందు రైతులు

**పిఎసిఎస్ సిబ్బంది తీరు మారాలి..**

నర్వ ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది వారి తీరును మార్చుకోవాలని ఆయాగ్రామాల రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. సంచుల కోసం వచ్చిన రైతులకు సరైన సమాధానం ఇవ్వకుండా అడ్డగోలుగా సమాదానాలు ఇస్తున్నారని మండిపడ్డారు. గత ఐదారు రోజుల క్రితం టోకెన్ తీసుకొని ఇచ్చిన కూడా సంచులు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముందు టోకెన్ ఇచ్చిన వారికి కాకుండా పలుకుబడి ఉండి తర్వాత వచ్చిన వారికి సంచులను ఇస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సిబ్బంది తీరు మార్చుకొని సీరియల్ ప్రకారంగా సంచులను, లారీలను పంపించే విధంగా చూడాలన్నారు.

# కార్మికుల చెమట చుక్కతోనే ప్రపంచ నిర్మాణం

**కార్మికుల త్యాగం వెలకట్టలేనిది ప్రపంచ కార్మిక లోకానికి**

**మేడే శుభాకాంక్షలు : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల మే 01, ప్రభాతవార్త :** కార్మికుల చెమట చుక్కలతో ప్రపంచ నిర్మాణం జరిగిందని, కార్మికుల త్యాగం వెలకట్టలేనిదని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మే డే సందర్భంగా కార్మికుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రంలో మల్టీపర్పస్ ట్రేడ్ యూనియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఎకరా పొలంలో మల్టీపర్పస్ కమ్యూనిటీహాల్, ప్రత్యేక కార్యాలయాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికులతో కలిసి ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం అన్ని కార్మిక సంఘాలతో కలిసి మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు తీసుకొస్తున్నాయని వాటిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత కొన్నాళ్లుగా వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు నాతో కలిసి వివిధ సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. కార్మికులు చాలా ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వస్తున్నామని కానీ తమ సమస్యల పై కూర్చొని చర్చించేందుకు ప్రత్యేక స్థలం లేదని చెప్పడం జరిగిందన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక స్థలం కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మల్టీపర్పస్ ట్రేడ్ యూనియన్ కమిటీ హాల్స్, ఆఫీస్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఎకర పొలం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం రూ.50లక్షలతో పనులు ప్రారంభించడం జరుగుతుందని, అదనంగా మరో రెండు కోట్లు కేటాయించి రెండేళ్లలో పనులు పూర్తి చేసి మల్టీపర్పస్ కమిటీ హాల్ ను కార్మిక సంఘాలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో ఆయా సామాజిక వర్గాలు శుభకార్యాలు జరుపుకోవడానికి ప్రత్యేకంగా కమిటీహాల్స్ నిర్మించడం జరిగిందన్నారు. అలాగే కార్మిక సంఘాలకు కూడా నిర్మాణం పూర్తి చేసి ఇస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఇప్పటికే విద్య, వైద్యరంగంలో మార్పులు తీసుకొచ్చానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి వైస్ చైర్మన్ శంకర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, కౌన్సిలర్లు వెధవతి వెంకటేశ్వర్ రెడ్డి, నాగలు యాదవ్, రామలింగేశ్వర్ కాంలే, చంద్రశేఖర్, గోవిం దు, సత్యం, మోసిన్, నాయకులు మురళి, శ్రీనివాస్, బంగి సుద ర్శన్, పూడూర్ కృష్ణ, గంట రమేష్, వంట భాస్కర్, మకాం భీచు పల్లి, ఈసాక్, ఏ వి ఎల్ నర్సింగ్ రావు, మగబుల్, జాన్ మగబు ల్, ఆయా సంఘాల ప్రతినిధులు ఉప్పేరు నరసింహ, ఆంజనేయు లు, దౌలత్, సలీం, సిద్ధిక్, ఇలియాస్, దౌలన్న, శేఖర్, చంటి, గట్టన్న, జావెద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

# 99 రోజుల కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**నకిలీ విత్తనాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు.డివిజన్ స్థాయిలోనూ ప్రజావాణి నిర్వహణ. గూగుల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల మే 01, ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి సంబంధించి మే రెండవ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం గూగుల్ సమావేశంలో జిల్లాలోని అధికార యంత్రాంగంతో కలెక్టర్ మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పౌరులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను ఈ సమావేశంలో తెలియజేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహారం, ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, తదితర కొత్త పథకాల గురించి కూడా తెలియజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయి సమావేశాలు, వివిధ శాఖల వారోత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలతో ఛాయాచిత్ర ప్రదర్శన, ముఖ్యమైన శాఖల స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గస్థాయి కార్యక్రమాల్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలు సరఫరా కాకుండా, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు తమ పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను తరచు తనిఖీలు చేయాలని, నానో యూరియాపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకనుంచి ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల నుంచి జిల్లా స్థాయి తర్వాతి డివిజన్ స్థాయి కేడర్ కలిగిన అధికారులు తప్పకుండా పాల్గొనాలని ఆదేశించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను అనుసరించి జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత లేకుండా చూడాలని, పశువులకు కూడా నీటి తొట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 4వ తేదీ నుంచి నిర్వహించే రైతు వారము కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని, అన్ని రైతు వేదికలలో రైతులకు పంటల మార్పిడి, నానో యూరియా వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాలను వ్యవసాయ, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖల అధికారులు పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజేత ఢిల్లీ..

**ఐదు వికెట్ల తేడాతో తమిళనాడు పై గెలుపు**

**మూడో స్థానంలో నిలిచిన ఉత్తరాఖండ్ జట్టు**

**ముగిసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు**

**జడ్చర్ల, మే 1, ప్రభాతవార్త :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలు ముగిసాయి.



రన్నర్‌గా నిలిచిన తమిళ్‌నాడు జట్టు



విజయం సాధించిన ఢిల్లీ జట్టు ట్రోఫీ అందుకుంటున్న దృశ్యం

శుక్రవారం జరిగిన ఫైనల్ పోటీల్లో తమిళనాడు వర్సెస్ ఢిల్లీ మధ్య జరిగాయి. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న తమిళనాడు జట్టు 2 ఓర్లలో 7 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది. తమిళ్ సెల్వం 46 పరుగులు చేయగా, ఆకాష్ 3 వికెట్లు తీసుకున్నాడు. 43 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ జట్టు 19.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 148 పరుగులు చేసి విజేతగా నిలిచింది. శివరాజ్ శర్మ 59 పరుగులు చేయగా రిశాంతు రెండు వికెట్లు తీసుకున్నారు. దీంతో తమిళనాడు రన్నర్ గా నిలవగా, మూడో స్థానంలో నిలిచిన ఉత్తరాఖండ్ జట్టు నిలిచింది. గెలుపొందిన చెట్లకు మహబూబ్‌నగర్ డిఈఓ ప్రవీణ్ కుమార్, జడ్చర్ల ఎంఈఓ మంజులా దేవి, జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సింహులు, వైస్ చైర్ పర్సన్ సారిక రామ్మోహన్ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, దేశవాళీ సతీష్ కుమార్, విద్యాశాఖ అధికారులు సుధాకర్ రెడ్డి, దుంకుడు శ్రీనివాస్, స్వాతి సిల్క్ రామ్‌రెడ్డి , పీడీలు ధూమర్ల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడిలో కార్పొరేట్ విద్య

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రారంభమయ్యే సమయానికి విద్యార్థులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ మోడల్ పబ్లిక్ స్కూల్స్‌లో విశాలమైన తరగతిగదులు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, ఆధునికప్రయోగశాలలు, సమృద్ధిగా పుస్తకాలతో కూడిన గ్రంథాలయాలు, విద్యార్థుల శారీరకవికాసానికి అనువైన క్రీడా మైదానాలు ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. గ్రామీణ విద్యార్థులు కూడా పోటీ ప్రపంచానికి తగిన విధంగా తయారవ్వడానికి ఈ పాఠశాలలు కీలకంగా మారతాయని డాక్టర్ ఆకునూరి మురళి సూచించారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతు గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వ విద్యను అందించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, అందులో భాగంగానే నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రథమంగా నెలకొల్పుతున్న ఈపాఠశాలల నిర్మాణ పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైనంత ఇసుకను ఎప్పటికప్పుడు సరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, నిర్మాణ పనులు గడువులోపు పూర్తిఅయ్యేలా అన్నిశాఖలు సమిష్టిగా పనిచేస్తాయని కలెక్టర్ తెలిపారు. పనుల నాణ్యత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి దశలో సాంకేతిక ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని వారు అధికారులకు సూచించారు. నిర్మాణసంస్థలు నిర్దేశిత గడువులో పనులు పూర్తిచేసి విద్యార్థులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు కూడా పనుల పర్యవేక్షణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీసభ్యులు పాఠశాలల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని, నిర్మాణ పనులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారం హత్య.. నిందుతుడు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి భాగం..

ఒంటరిగా ఉన్న సమయంలో నిందితుడు ముందుగా మాట్లాడి, అనంతరం దాడి చేసి కింద పడగొట్టి సిమెంట్ పెల్లా, రాళ్లతో తల, ముఖంపై దారుణంగా దాడి చేయడంతో మృతుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అనంతరం నిందితుడు బైక్‌పై అక్కడి నుంచి పారిపోయినట్లు వివరించారు. ఈ ఘటనపై క్రైమ్ నెం.110/2026, సెక్షన్ 103(1) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేయగా, విచారణలో అతను నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. పోలీసులు నిందితుడి నుంచి నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్, సెల్‌ఫోన్, రక్తపు మరకలున్న బట్టలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ డా.వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఇంచార్జి ఎస్సై విజయ్ భాస్కర్, కోస్గి ఎస్ఐ బాలరాజు, డబ్ల్యూఎస్సై రేవతి, ఏఎస్సై బాలయ్య, హెడ్ కానిస్టేబుళ్లు పెంటయ్య, గోపాల్, పీసీలు పుల్యా నాయక్, నాగ మల్లయ్య, రవీందర్, సీసీఎస్ పీసీలు రాఘవేందర్ రెడ్డి, శశి గౌడ్, అశ్రఫ్ అలీ, నరసింహులు, గణేష్ తదితరులు ఈ కేసు విచారణలో పాల్గొన్నారు. కేసును త్వరగా ఛేదించిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందిస్తూ, వారికి త్వరలో ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు.

## వెంకటాయపల్లిలో ఎస్ఐఆర్ ఎన్నికల

# మ్యాపింగ్ తనిఖీ చేసిన తహసిల్దార్

**దేవరకద్ర, మే 1 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో ఎన్నికల ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను దేవరకద్ర మండల తహసిల్దార్ మహమ్మద్ హర్షద్ తనిఖీ చేశారు. ఓటర్ లిస్టులో తప్పులు లేకుండా చూడాలని తహసిల్దార్ బిఎల్ఓ లకు సూచించారు. అదేవిధంగా గ్రామంలోని స్థానిక గ్రంధాలయాన్ని పరిశీలించారు. నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా గ్రామంలోకి వచ్చిన సందర్భంగా సర్పంచ్ సక్కెరి రామాంజనేయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ మమ్మద్ హర్షద్, సర్పంచ్ , ఆర్ఐ శరత్ నాయక్, గ్రంథాలయ నిర్వాహకు లు నరేష్, గ్రామ ప్రజలు, ఆశ, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం



స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, మే1, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని మన్యంకొండలో స్వయంభూగా వెలిసిన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, అందరిపైనా స్వామి వారి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ సంస్థచైర్మన్ మల్లు నర్సింహ్మా రెడ్డి, ముడాచైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్, సోదరులు మల్లు అనిల్ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహ్మారెడ్డి, మన్యంకొండ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# అక్రమ మొరం తరలింపు పై పోలీసుల చర్య

**ద్యామరగిద్ద, మే 1 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామ శివారులో అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతలు లేకుండా మొరం తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో దామరగిద్ద పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కానుకుర్తి గ్రామానికి చెందిన కె. శివారెడ్డి, కె. బాలప్ప, నారసనోళ్ల శేఖర్, నారనోళ్ల సాబప్ప, మాధవరెడ్డి, భీమ్ రెడ్డి, నారనోళ్ల శివకుమార్, నరసింహులు, చంద్రశేఖర్‌తోపాటు కర్ణాటకకు చెందిన అమీర్‌హుస్సేన్, నబీ సాబ్‌లపై కేసులు నమోదు చేశారు. 8 ట్రాక్టర్లు, ఒకజేసీబీ యంత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.